బాధిత కుటుంబాలకు అండగా ఉంటా..

● కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

వెల్దండ, మార్చి 12: బాధిత కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన జంగిలి ఇదమయ్య, బిట్టి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను జైపాల్‌యాదవ్ బుధవారం పరామర్శించి ఆర్థికసాయంగా రూ.10 వేలు, బిట్టి ఎల్లయ్య కుటుంబానికి రూ.5 వేల చొప్పున రూ.15వేలు సాయం అందజేశారు. ఆయన తోపాటు బీఆర్ఎస్ నాయకులు చల్లా మధుసూదన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, ఆనంద్, శేఖర్, జగన్, జోగు రవికుమార్, ప్రసాద్‌మాజీ జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్ ఎల్ఎన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ బడులపై నమ్మకం కలిగించాలి

● రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న విద్యా కమిషన్ చైర్మన్ మురళి

వంగూరు, మార్చి 12: ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం కల్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సూచించారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను బుధవారం రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు జ్యోష్ణ శివారెడ్డి, విశ్వేశ్వర్ తోకలిసి చైర్మన్ ఆకునూరి మురళి తనిఖీ చేసి హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దేలా సలహాలు, సూచనలు ఇవ్వాలని ఉపాధ్యాయులను కోరారు. అంతకు ముందు రంగాపూర్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో డీఈవో రమేశ్‌కుమార్, ఎంఈవో మురళీమనోహరాచారి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసైన్‌మెంట్ పట్టాలను ఆన్‌లైన్ చేయాలి

తాడూరులో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

తాడూరు, మార్చి 12: కాంగ్రెస్ ప్రభుత్వం అసైన్ మెంట్ కమిటీ ఏర్పాటు చేసి మూకపై ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వాలని, రైతులకు ఇచ్చిన అసైన్‌మెంట్ పట్టాలను ఆన్ లైన్‌లో నమోదు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కాశన్న డిమాండ్ చేశారు. మండలంలోని గుంత కోడూరులో అంబేద్కర్ విగ్రహం ఎదుట దళితులతో కలిసి నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గుంతకోడూరులో 1998లో అప్పటి ప్రభుత్వం సర్వేనెంబరు 69లో 15మంది దళితులకు అసైన్ మెంట్ కమిటీ ఏర్పాటు చేసి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిందని పేర్కొన్నారు. అప్పటినుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం రికార్డుల్లో ఎక్కించకపోవడంతో దళితులు తాసీల్దార్ కార్యాలయం, అధికారుల చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. ఆన్‌లైన్‌లో ఎక్కించుకోకుండా ఇబ్బందులు పడుతున్నారని దీన్ని వెంటనే రికార్డుల్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ గ్రామాల్లో ఉన్న అసైన్‌మెంట్ భూమిని 15ఏండ్లుగా.. దళితులు, బీసీలు, బలహీనవర్గాలు ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్నా.. రికార్డుల్లో ఎంట్రీ లేక పోవడంతో ప్రభుత్వం ఇస్తున్న సాయం, రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా, బ్యాంకులోను అందడం లేదని.. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం జోక్యం చేసుకుని అసైన్ మెంట్ కమిటీ ఏర్పాటు చేసి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు శ్యాంసుందర్, చంద్రయ్య, మన్యం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభించాలి

● వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు

ఉప్పునుంతల, మార్చి12: మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ పనులను ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. ఉపాధిహామీ కూలీలతో మాట్లాడి.. వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం తప్పనిసరిగా ప్రతి కూలీకి ఉపాధిపని కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, జాహింగీర్, తిరుపతయ్య, బాలయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతో హక్కులను సాధించుకోవాలి

● ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత

జెండా ఎగురవేస్తున్న కందికొండ గీత

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 12: మహిళలు తమ హక్కులను పోరాటాల ద్వారా సాధించుకోవాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత అన్నారు. బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని 17వ వార్డు బీసీ కాలనీలో నిర్వహించి జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐద్వా దేశవ్యాప్తంగా పట్టణాల్లోను గ్రామాల్లో ఉన్న సాధారణ మహిళల్ని సమీకరించి మహిళల సమస్యల పరిష్కారం కోసం ఈ సంఘం పని చేస్తుందన్నారు. మహిళలపై అత్యాచారాలు, వరకట్న మరణాలు, కుటుంబ హింస, బలవంతపు పెళ్లిళ్లు, బాల్య వివాహాలు వంటి అనేక సమస్యలు స్త్రీలను వేధిస్తున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో స్త్రీలు తమకు తాము సంఘటితం కావాలని ప్రభుత్వాలకు మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే మహిళా రిజర్వేషన్లు అమలు చేసి చట్టసభల్లో వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు ఈశ్వరమ్మ, మణెమ్మ, సుజాత, మంజుల, సరిత తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చెంచు పెంటల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

● సమీక్ష సమావేశంలో కలెక్టర్ బాదావత్ సంతోశ్

వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్

అచ్చంపేట, మార్చి 12: నల్లమలలోని చెంచుల అభివృద్ధికోసం ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ బాదావత్ సంతోశ్ అన్నారు. బుధవారం దోమలపెంట వనమ యూత్ గెస్ట్ హౌజ్‌లో అటవీశాఖ అధికారి రోహిత్‌తో పాటుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. నల్లమలలో గవర్నర్ పర్యటన ఏర్పాట్లు, చెంచుపెంటలలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చెంచుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించామని, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, హౌసింగ్, తాగునీరు, రోడ్లు తదితర సౌకర్యాలు మెరుగుపర్చేందుకు వివిధ ప్రణాళికలు చేపట్టినట్లు తెలిపారు. అప్పాపూర్ పంచాయతీ పరిధిలోని అప్పాపూర్, భౌరాపూర్, ఈర్లపెంట, సంగిడి గుండాలు, మేడిమొక్కల చెంచుపెంటలలో నివసించే ఆదివాసులకు కావాల్సిన సదుపాయాలను కల్పించేందుకు చర్చించారు. మిషన్ భగీరథ అధికారులు చెంచుపెంటలలో చెక్‌డ్యాంల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, పాఠశాలలో కనీస సదుపాయాలైన నీటి వసతి, కరెంటు, విద్యార్థులు కూర్చునేందుకు బల్లలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. చెంచుపెంటలలో ఇంటింటికీ సోలార్‌విద్యుత్ సౌకర్యం కల్పించాలని రెడ్కో అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, ఐటీడీఏ, డీటీడీవో, గిరిజన కార్పొరేషన్, డీఆర్‌డీవో, రెడ్కో శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు

కోడేరు మార్చి 12: మండలంలోని ఈ నెల 13న ఉదయం 10గంటలకు ఎమ్మార్పీఎస్ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మిద్దె కృష్ణయ్య తెలిపారు. పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత అమలయ్యేవరకు గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3, ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను మూడు గ్రూపులుగా కాకుండా నాలుగు(ఎ,బీ,సీ,డీ,) గ్రూపులుగా చేయాలని తదితర డిమాండ్లతో రిలే దీక్షలు కొనసాగిస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామాలనుంచి మాదిగలు దాని అనుబంధ సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

రైతు బీమాపై విచారణ..

విచారణ చేస్తున్న ఏవో చిన్న హుస్సేన్

కొల్లాపూర్, మార్చి 12: మండలంలోని రామపురంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ రైతు బీమాపై విచారణ చేపట్టారు. ఇటీవల మృతి చెందిన రైతు కొమ్ము వెంకటయ్య రైతు బీమాపై విచారణ చేపట్టారు. రైతులకు రూపాయి ఖర్చు లేకుండా రైతు బీమా సౌకర్యం ప్రభుత్వ కల్పించిందని రైతు బీమాలో ఎలాంటి పైరవీలు లేకుండా రైతులకు బీమా చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా భాగ్యలక్ష్మి

వెల్దండ, మార్చి 12: తెలంగాణ రాష్ట్ర గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ కార్యదర్శిగా మండలానికి చెందిన కూనభాగ్యలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మర్రి యాదవ రెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా భాగ్యలక్ష్మిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం అందించిన సేవలను గుర్తించి పదవి అప్పగించినట్లు పేర్కొన్నారు.

కూలీలకు కనీస వసతులు కల్పించాలి

కూలీల సమస్యలు తెలుసుకుంటున్న బాలస్వామి

వంగూరు, మార్చి 12: ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండలంలోని ఉప్పల్‌పహాడ్‌లో కొనసాగుతున్న ఉపాధిపనుల వద్ద కూలీలను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూలీలు పనులు చేసే ప్రదేశం వద్ద కనీస వసతులు కల్పించడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగణంగా రోజుకు రూ.600 ఇవ్వడంతో పాటు 200 పనిదినాలు కల్పించాలన్నారు. కూలీలు పని చేస్తున్న చోట ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఏర్పాటుచేసి గాయాలైన వారికి ప్రథమ చికిత్స అందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు గాయాలై పనికి రాని వారిని మస్టర్‌లో హాజరు వేయాలని కోరారు. కార్యక్రమంలో కూలీలు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ రాయితీపై అవగాహన కల్పించాలి : కమిషనర్

మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 12 : ఎల్ఆర్ఎస్ 25శాతం రాయితీపై ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ నరేశ్‌బాబు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్, డాక్యుమెంట్ రైటర్స్, ఎల్ టీలు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనాథరైజ్డ్ లే అవుట్లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఈ నెల 31లోగా క్రమబద్ధీకరించి ఫీజు చెల్లించిన వారికి 25శాతం రాయితీ లభిస్తుందన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 28 ద్వారా ఎల్ఆర్ఎస్ కట్టుకునేందుకు అవకాశం కల్పించిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో సబ్ రిజిస్ట్రార్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వికాస్, ఎల్ టీలు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తదితరులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే మర్రి

దివ్యాంగుడికి నగదు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి, మార్చి 12: ఓ దివ్యాంగుడిపై మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి మరోసారి మానవత్వం చాటారు. మండలంలోని గంగారం గ్రామానికి చెందిన దివ్యాంగుడు పానుగంటి కృష్ణ రెండు రోజుల కిందట నాగర్‌కర్నూల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లి తన గోడును ప్రస్తుత ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డికి విన్నవించుకోవడానికి వెళ్లాడు. తన బాధను చెప్పుకుందామని ఎమ్మెల్యే వద్దకు వెళ్తే.. నిమిషం కూడా సమయం ఇవ్వకుండా వెళ్లిపోయాడు. దీంతో కృష్ణ తన గోడును వీడియో రూపంలో సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి స్పందించి వెంటనే తన సొంత డబ్బులు రూ.4వేలు పింఛన్ రూపంలో అందజేశాడు. కాగా ఈ నగదును స్థానిక బీఆర్ఎస్ నాయకులు అతని గుడిసె వద్దకెళ్లి అందజేశారు. ప్రభుత్వం పింఛన్ అందించే వరకు ప్రతినెలా రూ.4 వేలను సొంతంగా ఇవ్వనున్నట్లు మాజీ ఎమ్మెల్యే మర్రి తెలిపారు. ఇదివరకు కూడా మర్రి ఆర్థికసాయం చేసినట్లు దివ్యాంగుడు కృష్ణ తెలిపాడు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, రవిశర్మ, తిరుపతయ్య, బశ్విరెడ్డి తదితరులు ఉన్నారు.

సర్పంచుల ముందస్తు అరెస్ట్ సరికాదు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఉప్పునుంతల, మార్చి12: అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముందస్తుగా మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు ధ్వజమెత్తారు. బుధవారం మండలంలోని స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం మాత్రమే కల్పించారని మిగతా హామీలను తుంగలో తొక్కారన్నారు. ఇదేనా ప్రజాపాలన ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి బిల్లులు చెల్లించలేదన్నారు. ప్రత్యేకాధికారుల పాలనలో ఏ ఒక్క అధికారి నెలకు ఒకసారి కూడా గ్రామాల వైపు కన్నెత్తి చూడటం లేదన్నారు. మోసపూర్తి వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో మండల మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాలునాయక్, పర్వతాలు, రవి, కృష్ణయ్య, శ్రీను, చిన్న బుగయ్య పాల్గొన్నారు.

హద్దులను పునరుద్ధరించాలి

ఊర్కొండ, మార్చి 12: మండల కేంద్రంలోని జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వేనెంబర్ 400, 310లో ఉన్న ప్రభుత్వ భూములకు హద్దులు పునరుద్ధరించాలని గ్రామస్తులు బుధవారం తాసీల్దార్ రాంకోటికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను ఆక్రమించి వాటిపక్కనున్న ఎస్వీ ఇన్‌ఫ్రా, ఎంజేఆర్ వెంచర్ యాజమాన్యం భవన నిర్మాణాలు చేపడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. 167 జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న 400 సర్వేనెంబర్‌లో ముస్లింల శ్మశానవాటికకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే రేవళ్లికి వచ్చే డొంకను సైతం ఆక్రమించి భవనాలు నిర్మించారని, ఊర్కొండ పేట ఆంజనేయస్వామి ఆలయ భూములు వదలడంలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు పునరుద్ధరించి రాళ్లను ఏర్పాటు చేయాలని కోరారు. తాసీల్దార్ స్పందించి సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములు గుర్తిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, నాయకులు పాల్గొన్నారు.

క్రీడారంగానికి నిధులు కేటాయించాలి

కొల్లాపూర్, మార్చి 12: రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్‌లో యువజన, క్రీడా రంగానికి అధిక నిధులు కేటాయించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివ వర్మ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంప్ కార్యాలంలో ఓఎస్‌డీ కృష్ణయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టబోయేవార్షిక బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలన్నారు. నిరుద్యోగ యువతకు నాలుగు వేలను నిరుద్యోగ భృతి కింద ఇవ్వాలన్నారు. ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలన్నారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో క్రీడా మైదానాలు నిర్మించాలన్నారు. క్రీడారంగానికి రెండు వేల కోట్ల నిధులను కేటాయించాలన్నారు. కార్యక్రమంలో యువజన నాయకులు శివ శంకర్, వరప్రసాద్, సాయికుమార్, రాజు కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పాలన దినోత్సవం

కోడేరులో విద్యార్థులతో ఉపాధ్యాయులు

పెద్దకొత్తపల్లి, మార్చి 12: మండలంలోని కొత్త యాపట్లలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బుధవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు టీచర్లుగా మారి తోటివారికి విద్యా బోధన చేశారు. ఈ సందర్భంగా డీఈవో నవీన్, ఎంఈవోగా మహేశ్వరి, హెచ్ఎంగా అక్షిత వ్యవహరించారు. పాఠశాల హెచ్ఎం ప్రత్యూష మాట్లాడుతూ.. స్వయం పరిపాలనతో విద్యార్థులకు విజ్ఞానం పెరుగుతుందన్నారు.

రామాపురం పాఠశాలలో..

కొల్లాపూర్ రూరల్, మార్చి 12: మండలంలోని రామాపురంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులుగా చక్కగా విద్యా బోధన చేసి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం చక్కగా బోధించిన విద్యార్థులకు ఎంఈవో ఇమాన్యుయెల్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, మార్చి 12: మండలంలోని బాలికల బాలుర ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వయం పాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్‌గా మోహన్, డీఈవోగా భరత్, ఎంఈవోగా ఆంజనేయులు, హెచ్ఎంగా మాధురి, సౌమ్య విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఎంఈవో భాస్కర్‌శర్మ, కాంప్లెక్స్ హెచ్ఎం సుధారాణి పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, మార్చి 12: మండలంలోని సర్వారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు భోదన చేశారు. డీఈవోగా యశ్వంత్, ఎంఈవోగా భావ్యశ్రీ, హెచ్ఎంగా వరుణ్‌తో పాటు పదిమంది ఉపాధ్యాయులయ్యారు. కార్యక్రమంలో హెచ్ఎం రమేశ్, ఉపాధ్యాయులు లిల్లిమేరీ, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పెద్దకొత్తపల్లి, మార్చి 12: మండలంలోని చంద్రకల్‌లో మంగళవారం రాత్రి ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఘటనకు సంబంధించి ఎస్సై సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. చంద్రకల్ గ్రామానికి చెందిన బండి గోవింద్ (50) మంగళవారం రాత్రి చంద్రకల్ బస్టాండ్ నుంచి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యంలో అకస్మాత్తుగా మృతి చెందినట్లు మృతుడి కుమారుడు సిదార్థ ఫిర్యాదు ఇచ్చినట్లు తెలిపారు. కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బుధవారం విలేకరులతో తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెద్దకొత్తపల్లి, మార్చి 12: మండలంలోని పెద్దకార్పాములకు చెందిన రాములు (36) ఈ నెల 2న మండలానికి పని నిమిత్తం వచ్చి తిరిగి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యంలో గ్రామ సమీపంలో మండలం వైపు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెనక సీటులో కూర్చున్న రాములు కింద పడడంతో తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రభుత్వ దవాఖానలో ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై మృతుడి తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసును మోటు చేసు కొని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై సతీశ్‌కుమార్ తెలిపారు.

వీధి కుక్కలతో జాగ్రత్తగా ఉండాలి

తిమ్మాజిపేట, మార్చి12: గ్రామాల్లోని గొర్రెల కాపరులు, యజమానులు వీధి కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని పశువైద్యాధికారిణి డా శ్రావణి సూచించారు. ఇటీవల కాలంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేసి చంపుతున్నాయని తెలిపారు. బుద్దసముద్రం, నేర్లపల్లి గ్రామాల్లో గొర్రెలపై కుక్కలు దాడి చేశాయన్నారు. ఇందులో 10దాకా గొర్రెలు చనిపోయాయన్నారు. చాలా గొర్రెలు గాయపడ్డాయని వాటికి చికిత్సలు అందిస్తున్నట్లు చెప్పారు. యజమానులు కుక్కల బారిన పడకుండా కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ బైరాపూర్ కమిటీ ఎన్నిక

నూతన కమిటీని అభినందిస్తున్న నాయకులు

వెల్దండ, మార్చి 12: మండలంలోని బైరాపూర్‌లో బుధవారం బీఆర్ఎస్ గ్రామ కమిటీని మాజీ ఉపసర్పంచ్ రమేశ్ గౌడ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామాధ్యక్షుడిగా తోటపల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణగౌడ్‌తోపాటు సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కమిటీని అభినందించారు. బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య, పాండు, దశరథం, సైదులు, రామస్వామి, శ్రీను, కొండల్, విష్ణు, విజేందర్, రమేశ్, మల్లేశ్ ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్

తిమ్మాజిపేట, మార్చి 12: మండలంలోని ఇప్పలపల్లిలో ఇందిరమ్మ ఇండ్లకు బుధవారం అధికారులు మార్కింగ్ ఇచ్చారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన గ్రామంలో 82మందికి ఇండ్లు మంజూరవగా ఇప్పటివరకు మొత్తం 11మందికి మార్కింగ్ ఇచ్చారు. ఇండ్లు మంజూరైన వారు వెంటనే తమ స్థలాలను చదును చేసుకోవాలని ఎంపీడీవో లక్ష్మీదేవి విజ్ఞప్తి చేశారు.

పెద్దాపూర్‌లో ఉర్సు ఉత్సవాలు

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 12: మండలంలోని పెద్దాపురంలో హజ్రత్ సయ్యద్ హక్కానీ సాహెబ్ చిస్తీవా ఖాద్రి మిర్జాయి ఉర్సు ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభకానున్నట్లు దర్గా నిర్వాహకులు తెలిపారు. 13న రాత్రి 10గంటలకు గంధంతోపాటు పుష్పాలంకరణ, ప్రత్యేక ఖవ్వాలి ఉంటుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

నిరుద్యోగ భృతి ఇవ్వాలి

బిజినేపల్లి, మార్చి 12: తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే నిరుద్యోగ భృతి ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి రామయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తాసీల్దార్ శ్రీరాములుకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14నెలల పుతున్నా.. నిరుద్యోగుల సమస్యలపై ఏమాత్రం స్పందించడం లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టినా అందులో యువకులకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకపోవడం సరికాదన్నారు. కార్యక్ర